# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 332 | వరంగల్ | బుధవారం, 14 అక్టోబర్ 2026 | పేజీలు : 02


# నిబంధనల ప్రకారం ఫామ్ పాండ్ల నిర్మాణాలు చేపట్టాలి : కలెక్టర్

- **అయ్యంగారిపల్లిలో ఫామ్ పాండ్ నిర్మాణ పనుల పరిశీలన**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పంటల సాగుకు నీటి కొరత లేకుండా, వర్షపు నీటిని ఒడిసిపట్టి అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకునేందుకు చేపడుతున్న ఫామ్ పాండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.మంగళవారం, జిల్లాలోని పాలకుర్తి మండలంలోని అయ్యంగారిపల్లి గ్రామంలో చేపట్టిన ఫామ్ పాండ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు.ఈ సందర్భంగా ఫామ్ పాండ్ల నిర్మాణ పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత లోతు, ఎత్తు, పొడవులతో ఫామ్ పాండ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ఐదు ఫామ్ పాండ్ల చొప్పున ఎంపిక చేసి, వాటి నిర్మాణ పనులను క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.నిర్మాణ పనులకు ప్రతిరోజూ ఎంత మంది కూలీలు హాజరవుతున్నారు, వారికి ఎంత మేర కూలి చెల్లిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీల హాజరును తప్పనిసరిగా నమోదు చేయడంతో పాటు, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలపై అందిస్తున్న సబ్సిడీల గురించి



అవగాహన కల్పించాలని, నీటి లభ్యతను బట్టి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు చైతన్యం కల్పించాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో డీఆర్డీఓ భాస్కర్, పాలకుర్తి ఎంపిడిఓ వీ.వేదవతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో చండిక అమ్మవారు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


# WANTED

# విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్లు కేటాయించాలి

- మున్నూరు కాపు కులానికి సేవకుడిగా పనిచేస్తా..
- మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవన్న
- సంఘం కుటుంబ సభ్యత్వ వెబ్ సైట్ ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగాం జిల్లా జిల్లా ఇంచార్జి వీరమల్ల రాజు పటేల్ అధ్యక్షతన జనగాం జిల్లా కేంద్రం లొ గాయత్రి గార్డెన్స్ లొ జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్‌కు ప్రభుత్వం రూ.1,000 కోట్లు కేటాయించి, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధికి తోడ్పాటునందించాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపుల జనాభా, సభ్యుల వివరాలను కచ్చితంగా నమోదు చేసేందుకు రూపొందించిన కుటుంబ సభ్యత్వ వెబ్ సైట్ ను.... ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులంతా వెబ్ సైట్ ద్వారా సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదుతో సంఘం జనాభా, కుటుంబాల వివరాలను సమగ్రంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లోనూ మున్నూరు కాపులు వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రయోజనం కలగలేదన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించినా తగిన నిధులు కేటాయించలేదని ఆరోపించారు. వెంటనే రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్నూరు కాపు కులానికి సేవకుడిగా పనిచేస్తా సమాజం అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా అన్నారు. మున్నూరు కాపు సమాజానికి సేవకుడిగా పనిచేస్తూ, వారి హక్కులు, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. సమాజంలోని ప్రతి కుటుంబాన్ని సంఘటితం చేసి, ఐక్యతతో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గైనని రాజన్న పటేల్ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి రాజ్ కుమార్,నగర అధ్యక్షులు కడారి శ్రీనివాస్ ప్రధానకార్యదర్శి నల్లగొండ నవీన్ కుమార్ కొడకండ్ల మండలం అధ్యక్షులు కడారి వెంకన్న, జిల్లా గౌరవ సలహాదారులుగుజ్జుల శ్రీనివాస్, పూజారి ఎల్లయ్య, మచ్చేటి శ్రీధర్,చందా మనోహర్,జంగా శ్రీనివాస్, కొత్తం శ్రీను, రాగం కొమురెల్లి సుతారి శ్రీనివాస్, మారేపల్లి అంజయ్య, వీరమ్మల బాబు రావు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాంరెడ్డి, సర్వోత్తమ రెడ్డిదే విజయం

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సరోత్తమ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించటం ఖాయమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే నివాసంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ని, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకున్నారు.

## రైతుల సంక్షేమానికి కృషి

### వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### ఎఫ్ఎస్‌సీఎస్ బొబ్బాల అశోక్ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రైతుల సౌకర్యార్థం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు FSCS చైర్మన్ బొబ్బాల అశోక్ రెడ్డి అన్నారు. మండలంలోని, పాలకుర్తి, గూడూరు,మల్లంపల్లి,వావిలాల,వాల్మీడి, చెన్నూరు దర్దేపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోళ్లకు భరోసాగా నిస్తుందని అన్నారు.రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు కార్యక్రమంలోపాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, పాలకుర్తి ఉపసర్పంచ్ గాదేపాక కిరణ్ కుమార్, Fscs వైస్ చైర్మన్ కారుపోతుల వేణు గౌడ్, Fscs డైరెక్టర్ గూడ రాఘవులు బీ ఆర్ ఎస్ నాయకులు వీరమనేని సోమేశ్వరరావు, పాపారావు,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కడియం అనుచిత విమర్శలు చేస్తే సహించేది లేదు

### డీసీసీ అధికారప్రతినిధి డా.నరేందర్ పవార్



**పాలకుర్తి వాణి, జనగామ :** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న నిరాధార విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని డీసీసీ అధికార ప్రతినిధి డా. నరేందర్ పవార్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య, పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజకీయ హుందాతనంతో మాట్లాడాలని, అభివృద్ధిపై బురదజల్లడం మానుకోవాలని హితవు పలికారు.జనగామ జిల్లా ఏర్పాటు చరిత్రను వక్రీకరించే హక్కు ఎవరికీ లేదని,జిల్లా సాధనలో కడియం శ్రీహరి పాత్రను తక్కువ చేసి మాట్లాడటం ప్రజల ఆకాంక్షలను అవమానించడమే అని అన్నారు. దేవాదుల ప్రాజెక్టుపై కూడా రాజకీయ ఆరోపణలు కాకుండా వాస్తవాలతో మాట్లాడాలని తెలిపారు.



## ఎస్ఐ సృజన కుమార్‌కు సన్మానం

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ నుంచి పాలకుర్తి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ ని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేస్తూ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఎస్సైని కలిసిన వారు మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్, వార్డు సభ్యుడు తోటకూరి రమేష్, మండల నాయకులు రెడ్డిరాజుల రమేష్,అశోక్, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341